ప్రజాశక్తి
శుక్రవారం 29 డిసెంబర్ 2023
5
అనంతపురం

ఆగదు మా పోరాటం..!

◆ జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీల నిరసన

అనంతురం కలెక్టరేట్ వద్ద కబడ్డీ ఆడి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

అధికారంలోకి రాగానే మొదటి వారంలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీని ఇచ్చిన వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్లు అవుతున్నా ఏ ఒక్క హామీని అమలు చేయకుండా తమను మోసం చేశారని అంగన్‌వాడీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె గురువారం 17వ రోజుకు చేరుకుంది. సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు జిల్లా వ్యాప్తంగా వివిధ రూపాల్లో వినూత్నంగా నిరసన తెలిపారు. సమస్యలను రాసి ముఖ్యమంత్రికి పోస్టుకార్డులను పంపారు. అంగన్‌వాడీలకు వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నుంచి రోజురోజుకు మద్దతు పెరుగుతోంది. ముఖ్యమంత్రి స్పందించి సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె ఆగదంటూ అంగన్‌వాడీలు స్పష్టం చేస్తున్నారు.

వార్త 6లో

సీట్లపై స్పష్టత

◆ చకచక పావులు కదుపుతున్న వైసిపి
◆ మెజార్టీ స్థానాల్లో అభ్యర్థులు ఖరారు
◆ పలు చోట్ల మొదలైన నిరసనలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైసిపి మెజార్టీ స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేస్తోంది. మూడు నాలుగు అసెంబ్లీ స్థానాలు మినహా అన్ని చోట్లా ఎవరుంటారన్న దానిపై స్పష్టతనిస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాలున్నాయి. ఇందులో అనంతపురం, రాప్తాడు, తాడిపత్రి వరకు మార్పు ఉండే అవకాశాలేనట్టు తెలుస్తోంది. తక్కిన స్థానాల్లో కళ్యాణదుర్గం, పెనుకొండ, కదిరి, శింగనమల, రాయదుర్గం అసెంబ్లీ స్థానాల్లో మార్పున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ముఖ్య నాయకులందరికీ ఎవరు ఎక్కడి నుంచి ఉండనున్నారన్నది స్పష్టతనిచ్చారు.

మార్పులు, చేర్పులు ఇలా ఉండనున్నాయి ?

కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రి ఉషచరణ్ శ్రీకి పెనుకొండ నియోజకవర్గం ఇన్‌ఛార్జీగా నియమించే అవకాశాలున్నాయి. ఈ మేరకు మంత్రి ఉషశ్రీచరణ్ స్వయంగా మీడియా ప్రతినిధుల ముందు ప్రకటించడం చర్చనీయాంశమవుతోంది. పెనుకొండ ఎమ్మెల్యేగానున్న శంకర నారాయణను అనంతపురం పార్లమెంటు బరిలో దింపనున్నట్టు తెలుస్తోంది. కళ్యాణదుర్గం నియజకవర్గం నుంచి అనంతపురం పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్యను బరిలో దింపే యోచనలోనున్నట్టు తెలుస్తోంది. ఇక కదిరి ఎమ్మెల్యే సిద్దారెడ్డికి ఈసారి పోటీ చేసే అవకాశం లేదు. మహమ్మద్ ఇక్బాల్‌కు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బాధ్యతలివ్వనున్నారు. శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి ఈసారి అవకాశం లేనట్టుగానే కనిపిస్తోంది. ఇక్కడ ఎవరైతే బాగుంటుందన్నది వారే ప్రతిపాదించాలని అధిష్టానం కోరినట్టు తెలుస్తోంది. మాజీ మంత్రి శమంతకమణికి నియమించే అవకాశాలున్నాయన్న ప్రచారం నడుస్తోంది. రాయదుర్గం విప్ కాపు రామచంద్రారెడ్డి ఈసారి అవకాశం లేనట్టుగానే కనిపిస్తోంది. ఈయనకు కూడా ఆయన సూచించిన వ్యక్తికే ఇస్తామని చెప్పినట్టు సమాచారం. హిందూపురం పార్లమెంట్‌కు గోరంట్ల మాధవ్‌కు అవకాశం లేనట్టుగానే తెలుస్తోంది. ఆయన స్థానంలో కర్నాటకు చెందిన శాంతమ్మకు చోటు లభించే అవకాశముందని ప్రచారం నడుస్తోంది. ఇలా మెజార్టీ స్థానల్లో వైసిపి మార్పులు చేపడుతోంది.

శ్రీసత్యసాయి జిల్లా వైసిపిలో ముసలం

◆ కదిరి, పెనుకొండలో నిరసన సెగలు ◆ కదిరిలో 16 మంది కౌన్సిలర్ల రాజీనామాలు

శ్రీ సత్యసాయి జిల్లా అధికార పార్టీలో టికెట్ కేటాయింపు వ్యవహారం చిచ్చురాజేసింది. సిట్టింగ్‌లకు కాకుండా ఇతరులకు టికెట్టు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఆపార్టీ నేతలు రాజీనామాలు చేశారు. మరికొందరు రాజీనామాలు చేస్తామని అధిష్టానానికి తెలియజేశారు. కదిరి నియోజకవర్గానికి సంబంధించి 2024 ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి కాకుండా మరొక వ్యక్తికి టికెట్టు కేటాయిస్తారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో కదిరి మున్సిపాల్టీకి చెందిన కౌన్సిలర్లు గురువారం వారి పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు కదిరిలో అసమ్మతి నాయకులు రాజీనామా లేఖలను మీడియా ఎదుట చూపించారు. ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి మద్దతుగా 16 మంది కౌన్సిలర్లు, ఇద్దరు కోఆప్షన్ సభ్యులు రాజీనామా చేసినట్లు కౌన్సిలర్ నూరుల్లా ఖాసీంవలి, సాయి ప్రణీత్‌రెడ్డిలు తెలిపారు. ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి వైసిపి టికెట్ కేటాయించకపోతే నియోజకవర్గంలోని పార్టీ, ఇతర అన్ని పదవులకు నాయకులందరూ రాజీనామాలు చేస్తారని ప్రకటించారు.

కదిరిలో రాజీనామా చేసిన లేఖలను చూపుతున్న కదిరి కౌన్సిలర్లు

పెనుకొండలో శంకర్‌నారాయణకే టికెట్టు ఇవ్వాలి

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం వైసిపిలోనూ టికెట్టు చిచ్చు రాజుకుంది. ఈ సారి ఎన్నికల్లో ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే శంకరనారాయణకు కాకుండా మంత్రి ఉషశ్రీ చరణ్‌కు టికెట్టు ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో పెనుకొండ నియోజకవర్గం పరిధిలోని పెనుకొండ, సోమందేపల్లి, గోరంట్ల మండలాల్లో వైసిపి నాయకులు నిరసన తెలిపారు. శంకర నారాయణకు టికెట్టు ఇవ్వకపోతే కొత్త అభ్యర్థికి తాము సహకరించమని ఖరాకండీగా తెగేసి చెప్పారు.

ప్రణాళికాబద్ధంగా చదివి విజయం సాధించాలి

బిసి స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బూకొఠారి

ప్రజాశక్తి-అనంతపురం

కార్యక్రమంలో మాట్లాడుతున్న బిసి స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బూకొఠారి

విద్యార్థుల ప్రణాళికాబద్ధంగా చదివి మంచి విజయాలు సాధించాలని బిసి స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బూకొఠారి పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని ఏపీ బీసీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్-11 శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు గ్రూప్-11 పరీక్ష శిక్షణ తరగతులను ప్రారంభించడం సంతోషకరమన్నారు. ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుంటూ విజయం సాధించాలన్నారు. ముందుగా సిలబస్‌ను ఒకటికి రెండుసార్లు అధ్యయనం చేసి సిలబస్‌లో ఏ టాపిక్‌లు ఉన్నాయో వాటిని మాత్రమే చదువుతూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ తహశీల్దార్ మారుతి, బీసీ స్టడీ సర్కిల్ సిబ్బంది కో-ఆర్డినేటర్ రవీంద్ర, అకౌంటెంట్ వెంకటసుబ్బయ్య, లైబ్రేరియన్ శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ జయప్రకాష్‌నాయుడు, అటెండర్లు గోపాల్‌నాయక్, నాగరాజు జిలాన్, అధ్యాపకులు ప్రభాకర్, బసిరెడ్డి, సహదేవుడు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదు

◆ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి
◆ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్
◆ 3వ రోజు కొనసాగిన నిరవధిక సమ్మె

అనంతపురం కార్పొరేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె జిల్లా వ్యాప్తంగా కొనసాగుతోంది. సమ్మె గురువారం 3వ రోజుకు చేరుకుంది. అన్ని మున్సిపల్ కార్యాలయాల వద్ద కార్మికులు బైటాయించి నిరసన తెలిపారు. చెవిలో పూలు పెట్టుకుని వినూత్నంగా ఆందోళన నిర్వహించారు. వీరికి పలు రాజకీయ, కార్మిక సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. అనంతపురం కార్పొరేషన్ కార్యాలయం వద్ద కార్మికులు చెవిలోపూలు పెట్టుకుని నిరసన తెలిపారు. రోడ్డుపై బైటాయించి భిక్షాటన చేశారు. వీరి ఆందోళనకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ మద్దతు తెలిపి మాట్లాడారు. పట్టణాల్లో ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్నది మున్సిపల్ కార్మికులే అన్నారు. అలాంటి వారు న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరం అన్నారు. కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి మున్సిపల్ కార్మికులు విధులు నిర్వహించారన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వారం రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామన్న ముఖ్యమంత్రి మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఐదేళ్ల అధికారంలో ఉండి సమస్యలను పరిష్కరించకుండా మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత పరిష్కారిస్తామని చెప్పడం దారుణంగా ఉందన్నారు. ఆప్కాస్‌లో పనిచేసే కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా పేర్కొంటూ వితంతువులకు ఇచ్చే పెన్షన్లను నిలిపివేశారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా అపేశారన్నారు. ఓ వైపు కనీస వేతనాలు లేవు, మరో వైపు ప్రభుత్వ పథకాలు అందక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గత్యంతరం లేక సమ్మెలోకి వెళ్లారన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే వచ్చే ఎన్నికల్లో కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర న్యూ కమిటీ కార్యదర్శి ఆర్‌వి.నాయుడు, మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఏటీఎం నాగరాజు, తిరుమలేశు ఎర్రిస్వామి, సంజీవ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెలో మాట్లాడుతున్న వి.రాంభూపాల్

జనసేన మద్దతు

అనంతపురం కార్పొరేషన్ కార్యాలయం వద్ద జరుగుతున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమ్మెకు జనసేన పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. జనసేన పార్టీ నాయకులు లత, హరి తదితరులు ర్యాలీగా వచ్చి శిబిరంలో ఉన్న వారికి మద్దతు ప్రకటించారు ప్రభుత్వం స్పందించి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

షోకాజ్ నోటీసులతో బెదిరిస్తారా..?

◆ ఇలాంటి వాటికి బెదిరేది లేదు
◆ షోకాజ్ ప్రతులను దహనం చేసిన ఎస్ఎస్ఏ ఉద్యోగులు
◆ 9వ రోజు కొనసాగిన సమ్మె

షోకాజ్ నోటీసులను తగులబెడుతున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించమంటే ఆ దిశగా స్పందించకుంటా షోకాజ్ నోటీసులతో బెదిరింపులకు గురి చేయడం దుర్మార్గం అని ఎస్ఎస్ఎ ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె గురువారం 9వ రోజుకు చేరుకుంది. విధుల్లోకి చేరాలంటూ ప్రభుత్వం అధికారుల ద్వారా పంపిన షోకాజ్ నోటీసులను అనంతపురం కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో దహనం చేశారు. శిబిరం వద్ద బైటాయించి ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఎ ఉద్యోగులు మాట్లాడుతూ న్యాయమైన హక్కుల కోసం పోరాడుతుంటే నోటీసులతో బెదిరిస్తే విరమించాలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలల తరబడి వేతనాలు ఇవ్వకుంటే కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు కుటుంబాలు ఎలా సాగుతాయో సమాధానం చెప్పాలని నిలదీశారు. సమ్మెకు ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి, మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పని చేస్తున్న ఎస్ఎస్ఎ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాల్సిందే అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు జగన్ అమలు చేయాలన్నారు. అధికారం ఉందని ఉద్యోగులను విస్మరిస్తే తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఛైర్మన్ విజయ్, నాయకులు మనోహర్, బ్రహ్మయ్య, శంకర్, శేషానంద్, వెంకటేశులు, నరేంద్ర, వసీం అక్రం, భాస్కర్, నాగజ్యోతి, మహాలక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఇకెవైసి కష్టాలు

గ్యాస్ వినియోగదారుల తిప్పలు
వృద్ధులు, చిన్నపిల్లల తల్లుల పడిగాపులు

ప్రజాశక్తి-ఉరవకొండ

మండల పరిధిలోని గ్రామాల్లో గ్యాస్ వినియోగదారులు ఇకెవైసి చేయించుకోవడం కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత 15 రోజుల నుంచి తెల్లవారుజామున 5గంటలకే జనం బారులు తీరుతున్నారు. శ్రీ సత్యసాయి ఎంటర్‌ప్రైజెస్ ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటరీలో దాదాపు 22,000కుపైగా వినియోగదారులు ఉన్నారు. వీరందరి బాధలు వర్ణణాతీతంగా మారుతున్నాయి. మరోవైపు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటం విశేషం. సంబంధిత ఏజెన్సీ నిర్వాహకులు ఇకెవైసి చేయించుకోవడానికి రెండు కౌంటర్లు మాత్రమే ఏర్పాటు చేశారు. దీంతో చిన్నపిల్లల తల్లులు, వికలాంగులు, వృద్ధులు నానాకష్టాలు పడుతున్నారు. ఒకానొక సమయంలో తోపులాటలు కూడా జరుగుతున్నాయి. అంతేగాకుండా ఇకెవైసి విధివిధానాలపై ఏజెన్సీ నిర్వాహకులు ఎలాంటి సూచనలు, అవగాహన సదస్సులు నిర్వహించకపోవడంతో వినియోగదారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రజల కష్టాలు, ఇబ్బందులు ఏమాత్రం పట్టించుకోకుండా గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వినియోగదారులు వాగ్వాదానికి దిగుతున్నారు. రోజువారి కూలి పనులు మానుకుని వారం రోజులుగా తిరుగుతున్నా ఇప్పటి వరకు ఇకెవైసి చేయించుకోలేదని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇకెవైసికి క్యూలో వెళ్తున్న లబ్ధిదారులు, (ఇన్‌సెట్‌లో) ఇబ్బందులు పడుతున్న వృద్ధులు

గ్రామాల్లోనే ఇకెవైసి చేయాలి

వినియోగదారుడు సిద్ధప్ప

గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ఇన్ని తిప్పలు పెట్టకుండా గ్రామాల్లోనే ఇకెవైసి చేయించుకోవాలి. ఇలా చేయడం ద్వారా సమయంతోపాటు వ్యయప్రయాసలు ఉండవు. మరోవైపు కూలి వెళ్లకుండా ఇకెవైసికి వస్తుండటంతో పస్తులుండాల్సిన పరిస్థితి. ఇప్పటికైనా ఏజెన్సీ నిర్వాహకులు చిన్నపిల్లల తల్లులు, గర్భిణులు, వృద్ధులు, వికలాంగుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి

సమస్యలు పరిష్కరించకుంటే ఆత్మహత్యే శరణ్యం

ఉరితాళ్లు వేసుకుని పంచాయతీ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఉరితాళ్లతో నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆత్మహత్యలే శరణ్య అంటూ గ్రామ పంచాయతీ కార్మికులు మెడలో ఉరితాళ్లు వేసుకుని గురువారం నిరసన తెలిపారు. ఈమేరకు సిఐటియు ఆధ్వర్యంలో సంగమేష్ సర్కిల్ నుంచి కార్మికులు మెడలో ఉరితాళ్లు వేసుకుని కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శిబిరంలో బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నాయంటే స్వచ్ఛ భారత్ కార్మికుల సేవలే కారణమన్నారు. రోడ్లు, కాలువలు శుభ్రం చేస్తూ, తాగునీటి సరఫరా, వీధి లైట్లు వెలిగించడం, వంటి అనేక సేవలు ప్రజలకు అందిస్తున్నారన్నారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలను రక్షణ కల్పించారన్నారు. అంత చేస్తున్నా కార్మికులకు ఇస్తోంది మాత్రం అరకొర వేతనాలు అన్నారు. అవి కూడా బకాయి ఉన్నాయన్నారు. వేతనాలు ఇవ్వకపోతే వారి కుటుంబాలు ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. తక్షణమే కార్మికులకు కనీస వేతనాలు రూ.26 వేలు చెల్లించాలన్నారు. దశాబ్దాల తరబడి పని చేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పోస్ట్ శాంక్షన్‌లు తక్షణమే ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో జనవరి 4వ తేదీ నుంచి చలో విజయవాడ కార్యక్రమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. వీరికి మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగులు కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, సిఐటియు జిల్లా కోశాధికారి టి.గోపాల్, ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి, సిఐటియు నాయకులు రామాంజినేయులు, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ముస్కిన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజినేయులు, ఆర్‌వి.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

6న జెఎన్‌టియు స్నాతకోత్సవం

అనంతపురం : వచ్చేనెల 6వ తేదీన అనంతపురం జెఎన్‌టియు 13వ స్నాతకోత్సవం నిర్వహించనున్నట్లు వైస్‌ఛాన్సలర్ రంగజనార్ధన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి గవర్నర్, ఛాన్సలర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. స్నాతకోత్సవం సందర్భంగా బెలగావి విశ్వేశ్వరయ్య టెక్నాలజికల్ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి కె.బాలవీరారెడ్డికి గౌరవ డాక్టరేట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా టెలికాం రెగ్యులేటరీ ఆఫ్ ఇండియా మాజీ సభ్యుడు, నావల్ రీసెర్చ్ బోర్డు ఛైర్మన్ వి.సత్యనారాయణరాజు హాజరవునున్నట్లు తెలిపారు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయని విసి తెలిపారు.

పాడి, పశువైద్యానికి పెద్దపీట

ఎంపి తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-బెలుగుప్ప

పశు సంపద పుష్కలంగా ఉన్నప్పుడే అసలైన అభివృద్ధి సాధ్యమన్న గాంధీజీ మాటలను స్ఫూర్తిగా తీసుకుని సీఎం జగన్ పశు సంపద, పాడి పరిశ్రమ, పశు వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని ఎంపి తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో రూ.30 లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన పశువైద్య ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీలో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి అందిస్తున్న సేవలు దేశ చరిత్రలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రతి వెయ్యి మూగజీవాల వైద్యసేవలకు ఒక వెటర్నరీ అసిస్టెంట్‌ను నియమించిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. మనుషుల మాదిరి త్వరలో వెటర్నరీ అంబులెన్స్‌లు అందుబాటులోకి తెచ్చారన్నారు. గత ప్రభుత్వ హయాంలో మూగజీవాలకు కష్టం వస్తే మండల, నియోజకవర్గ కేంద్రాల్లోని ఆస్పత్రులకు తరలించాల్సి వచ్చేదన్నారు. అయితే ఇప్పుడు గ్రామాల్లోని పశు వైద్య సేవలు అందిస్తున్నామని గుర్తు చేశారు. అనంతరం రైతులు, అధికారులు ఎంపి, మాజీ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, త్రిలోకనాథరెడ్డి, సర్పంచి సాలిబాయి, వైసిపి మండల కన్వీనర్ మచ్చన్న, సహకార సంఘం అధ్యక్షులు శివలింగప్ప, పి.నాగిరెడ్డి, జయ రఘురామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచి రామేశ్వరరెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి సుబ్రమణ్యం, ఏడిలు వెంకటేష్, శ్రీనివాస్‌గుప్తా, ఏడి రమాకాంత్, డాక్టర్ రమేష్, నక్కలపల్లి సర్పంచి రామిరెడ్డి, పురుషోత్తం, పాతన్న, కరుణాకర్, బాబురెడ్డి, పశువైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపి తలారి రంగయ్య

అంగన్‌వాడీల పోస్టుకార్డు ఉద్యమం

రాయదుర్గంలో పోస్టాఫీస్‌లో కార్డులు వేస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

'నాలుగున్నరేళ్లుగా తమకు న్యాయం చేస్తారని ఎదురు చేశాం... తెలంగాణ కంటే అదనపు వేతనాలు వస్తాయని ఆశిస్తే.. ఇంత వరకూ ఇవ్వలేదు..చేసేది లేక న్యాయమైన హక్కులు అమలు కోసం రోడ్డెక్కి వచ్చి పోరాడుతున్నాం...అయినా కనికరం లేదు.. సిఎం గారూ.. ఇప్పటికైనా స్పందించి మాకు ఇచ్చిన హామీలు అమలు చేసి మాటె నిలబెట్టుకోండి..' అంటూ అంగన్‌వాడీలు మొరపెట్టుకున్నారు. సమస్యల పరిష్కారానికి అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె గురువారం 17వ రోజుకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా పోస్టుకార్డుల ఉద్యమం చేపట్టి సిఎం జగన్‌కు పోస్టాఫీస్‌ ద్వారా పోస్టుకార్డులు పంపారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌ ఎదుట చేపట్టిన సమ్మెకు మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు, ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌.నాగేంద్రకుమార్‌ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి మాట్లాడుతూ న్యాయమైన హక్కుల కోసం అంగన్‌వాడీలు చేస్తున్న పోరాటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మహిళల పోరాట పటిమకు జేజేలు తెలిపారు. న్యాయం జరిగేంత వరకు ఐద్వా సంపూర్ణ మద్దతు ఇచ్చి పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి టి.గోపాల్‌, జిల్లా నాయకులు రామాంజనేయులు, ఆవాజ్‌ జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్కిన్‌, అంగన్‌వాడీ వర్కర్స్‌ యూనియన్‌ నగర అధ్యక్ష కార్యదర్శులు జయభారతి, జమున, అరుణమ్మ, రుక్మిణి, నక్షత్ర తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ, విడపనకల్‌, వజ్రకరూరు మండల కేంద్రాల్లో గురువారం కూడా అంగన్వాడీల సమ్మె కొనసాగింది. వీరికి సిపిఎం ఉరవకొండ, వజ్రకరూరు మండలాల కన్వీనర్లు మధుసూదన్‌, విరుపాక్షి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసులు, రైతుసంఘం నాయకులు సీనప్ప సంపూర్ణ మద్దతు తెలిపారు. ఇందులో భాగంగా సమ్మె శిబిరాల నుంచి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఉరవకొండలోని అంబేద్కర్‌ సర్కిల్‌ వరకూ రాష్ట్ర ప్రభుత్వ శవపేటిక మోస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్‌ సర్కిల్‌ సమీపంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అంతకుముందు మండల కేంద్రాల్లో సిఎం జగన్‌కు పోస్టులు పంపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్‌ జిల్లా నాయకులు రామునాయక్‌, సిపిఎం నాయకులు సుధాకర్‌, నాగరాజు, అంగన్వాడీ యూనియన్‌ నాయకులు విజయ, దుర్గాదేవి, అరుణకాంతమ్మ, శశికళ, భాగ్యమ్మ, శ్వేత, వరలక్ష్మి, సరోజమ్మ, జయమ్మ, వరలక్ష్మి, లోకమ్మ, నాగమణి, శివశ్రీ, మునెమ్మ, తదితరులు పాల్గొన్నారు. పుట్లూరు మండల కేంద్రంలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారానికి 17వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సూరి, అంగన్వాడీ యూనియన్‌ అధ్యక్షురాలు, జయలలిత, శశికళ, అరుణలక్ష్మి, రమాదేవి, నాయకులు జి.వెంకటచౌదరి, టి.పెద్దయ్య, బి.భాస్కర్‌రెడ్డి, నాగభూషణ్‌, అంగన్వాడీలు, హెల్పర్లు, తదితరులు పాల్గొన్నారు. పామిడిలో కొత్త బస్టాండ్‌ నుంచి పోస్టాఫీస్‌ వరకూ పోస్టుకార్డులు చేత పట్టుకుని ర్యాలీగా వెళ్లి పోస్టుబాక్సుల్లో వేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు జయంతి, నారాయణమ్మ, రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆనిమిరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లేష్‌, బాషా, అంగన్వాడీలు మహాలక్ష్మి, రామాంజనమ్మ, రమాదేవి, షేకున్‌బీ, ప్రేమకుమారి, అంగన్వాడీలు పాల్గొన్నారు.గుమ్మఘట్టలో సమ్మె శిబిరం నుంచి ర్యాలీగా పోస్టాఫీస్‌ వద్దకు చేరుకుని తమ పోస్టుకార్డులను పోస్టు బాక్సులో వేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్‌ నాయకులు మెహరున్‌, రుద్రమ్మ, రాధిక, మల్లిక, చంద్రకళ, అంగన్వాడీలు, పాల్గొన్నారు.రాయదుర్గంలో తపాలా శాఖ ద్వారా సిఎం జగన్‌కు పోస్టాఫీస్‌ ద్వారా పోస్టుకార్డులు పంపారు. ఇందులో భాగంగా స్థానిక బులెచారిరోడ్డులో ఉన్న పోస్టాఫీస్‌ వరకూ ర్యాలీగా వెళ్లి లేఖలను తపాలా బాక్సులో వేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున, అంగన్వాడీ యూనియన్‌ నాయకురాళ్లు రాధమ్మ, శోభ, ఉల్లిగమ్మ, హేమలత, లత, రుద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.డి.హీరేహాళ్‌లో పోస్టుకార్డుల ఉద్యమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు అనూరాధ, రూప, లలితమ్మ, నాయకులు లోకేష్‌, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు. బొమ్మనహాళ్‌ మండలంలో ప్రాజెక్టు కేంద్రంలోని తహశీల్దార్‌ కార్యాలయం నుంచి పోస్టాఫీస్‌ వరకూ ర్యాలీగా వెళ్లి పోస్టుకార్డులను బాక్సులో వేశారు. ఈ కార్యక్రమంలో కణేకల్‌, బొమ్మనహాళ్‌ మండలాలకు సంబంధించిన అంగన్వాడీలు పాల్గొన్నారు. గుంతకల్లులో అంగన్వాడీలు పోస్టుకార్డుల ఉద్యమం చేపట్టారు. వీరికి సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కసాపురం రమేష్‌, సాకే నాగరాజు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్‌ నాయకులు రేష్మా, నాగమణి, గంగ, జూలీ, పార్వతి, మేరీ, సిఐటియు నాయకులు చౌక్రా సునీల్‌, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు. తాడిపత్రిలో అంగన్వాడీలు పోస్టుకార్డుల ఉద్యమం చేపట్టారు. ఇందులో భాగంగా పోస్టాఫీస్‌ వరకూ ర్యాలీగా వెళ్లి తమ సమస్యలు పరిష్కరించాలని పోస్టుకార్డుల్లో రాసి పోస్టాఫీస్‌లో వేశారు. గుత్తిలో అంగన్వాడీలు పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. స్థానిక ఐసిడిఎస్‌ కార్యాలయం నుంచి పోస్టాఫీస్‌ వరకూ అంగన్వాడీలు ర్యాలీ నిర్వహించారు. సమ్మెకు టిడిపి నాయకుడు పెరుమాళ్ల జీవానందరెడ్డి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు కరిడికొండ సూరి తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్‌, హెల్పర్స్‌ యూనియన్‌ సెక్టార్‌ నాయకురాళ్లు పార్వతి, కళ్యాణి, గంగ, బావమ్మ తదితరులు పాల్గొన్నారు.

పామిడిలో పోస్టుకార్డులతో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

తాడిపత్రిలో పోస్టుకార్డులను చూపుతున్న అంగన్వాడీలు

నేరాలు ఘోరాలు

వ్యక్తి ఆత్మహత్య

గుత్తి : మండలంలోని ఎంగిన్నపల్లి గ్రామంలో గురువారం ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన చెన్నకేశవులు (38) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండేవాడు. బాధను భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో పైకప్పునకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పేకాటజూదరులు అరెస్టు

అనంతపురం క్రైం : ఎవరికీ అనుమానం కలగకుండా రన్నింగ్ బొలేరోలో పేకాట ఆడుతున్న 16 మంది జూదరులను కూడేరు పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనలో 16 మందిని అరెస్టు చేయడంతోపాటు వాహనం, రూ.1,44,680, 16 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... బొలేరో వాహనానికి చుట్టూ పట్ట (టార్పాలిన్) కట్టి రన్నింగ్ వాహనం లోపల పేకాట ఆడుతుండేవారు. పక్కా సమాచారంతో ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు కూడేరు ఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం జల్లిపల్లి టోల్ గేట్ వద్ద బొలేరో వాహనంతోపాటు పేకాటరాయుళ్లను పట్టుకున్నారు. బుక్కరాయసముద్రం మండలం బొమ్మలాటపల్లికి చెందిన రమణ నిందితుల్లో కీలకంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. రన్నింగ్ వాహనంలో పేకాట ఆడుతున్న నిందితులను చాకచక్యంగా అరెస్టు చేసిన కూడేరు ఎస్ఐ, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

వినియోగదారుల మన్ననలు పొందాలి

దుస్తుల దుకాణాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ : నాణ్యమైన వస్త్రాలు విక్రయించి వినియోగదారుల మన్ననలు పొంది వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సూచించారు. పట్టణంలో వ్యాపారి ముక్కర నాగార్జున స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఏర్పాటు చేసిన 'స్వాధ లినెన్ హౌస్' దుస్తుల వై.విశ్వేశ్వరరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతతూ యువత మెచ్చేలా రకరకాల వస్త్రాలను అందుబాటులో ఉంచి వ్యాపారం దినదినాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

పట్టణంలోని గ్యాస్ గోడౌన్ ముందు నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు, డ్రెయినేజీ పనులకు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి భూమిపూజ చేశారు. దాదాపు రూ.30 లక్షలు పంచాయతీ నిధులు, రూ.10 లక్షలు ఎఫ్ఎఫ్సి నిధులతో పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచి లలిత, ఎంపిపి నరసింహులు, జడ్పిటిసి పార్వతమ్మ, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలకు ఉచితంగా టీకాలు

ఆత్మకూరు : మండల కేంద్రంలోని గొర్రెలు, మేకలకు గురువారం వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైసిసి యూత్ కన్వీనర్ కొండారెడ్డి మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు వేసవికాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయడం ద్వారా కాపరలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ లక్ష్మీనరసింహా, ఉప సర్పంచి శివారెడ్డి, పశువైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డిసిసి ఉపాధ్యక్షులు ఆంజనేయులుకు సన్మానం

డిసిసి ఉపాధ్యక్షులు ఆంజనేయులును సన్మానిస్తున్న నాయకులు

ఉరవకొండ : డిసిసి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వడ్ల ఆంజనేయులును విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూడేరు మండలం శివరంపేట గ్రామానికి చెందిన వడ్ల ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీలో దశాబ్ధాల కాలం నుంచి సామాన్య కార్యకర్తగా పని చేస్తున్నారన్నారు. తాను నమ్ముకున్న సిద్ధాంతంలో భాగంగా ఎక్కడ కూడా మచ్చలేని నాయకుడిగా పని చేస్తూ అంచలంచలుగా ఎదుగుతూ డీసీసీ ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం శుభ పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య, నాయకులు చోళసముద్రం శ్రీరాములు, పోలన్న, జగన్నాథ్, ఇప్పేరు శైలాద్రియాదవ్, పొట్టిచెరువు వెంకటరాముడు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు జనసేన మద్దతు

కార్మికులకు మద్దతు తెలుపుతున్న జనసేన నాయకులు

అనంతపురం : నగరంలోని నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మెకు జనసేన నాయకులు గురువారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన అనంతపురం అర్బన్ ఇన్‌ఛార్జి టిసి వరుణ్ మాట్లాడుతూ ప్రజల మలమూత్రాలు శుభ్రం చేయడంతోపాటు రోడ్లు, కాలువలను పరిశుభ్రంగా ఉంచే కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగొచ్చి మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మద్దతు తెలిపిన వారిలో జనసేన నాయకులు పొదిలి బాబురావు, భవానీ రవికుమార్, పెండ్యాల శ్రీలత, మురళీకృష్ణ, జయరామిరెడ్డి, అంకే ఈశ్వరయ్య, సాకే మురళి, కుమ్మర నాగేంద్ర, కిరణ్‌కుమార్, సిద్ధూ, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, మేదర వెంకటేష్, వెంకటనారాయణ, హుస్సేన్, దరాజ్ బాషా, లాల్‌స్వామి, కుమ్మర మురళి, అంజి, సంపత్, వడ్డే వెంకటేష్, వల్లంశెట్టి వెంకటరమణ, ఆకుల అశోక్, ఆకుల ప్రసాద్, వెంకటేష్ పాములాయి, సంతోష్, మధు, అనసూయ, దాసరి సరిత, అరుణ, అంజలి, హర్షిత, ఎస్.నజీర్, డాలర్ మధు, తాతయ్య, చిరు, హీద్దూ, సీనా, నజీమ్, హరీష్, హరి, విజయ్‌దేవర రాయల్, వంశీ, సాదిక్, నవీన్, మంజునాథ్, షేక్షావలి, నౌషాద్, తదితరులు పాల్గొన్నారు.

విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు

పామిడి : విజన్ ఉన్న నాయకుడు టిడిపి అధినేత చంద్రబాబు అని మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ అన్నారు. గురువారం మండలంలోని ఓబుళాపురం, దేవరపల్లి గ్రామాల్లో 'బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక హామీలతో అధికారం చేపట్టిన జగన్ అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ముఖ్యంగా టిడిపి పథకాలను రద్దు చేసి అన్నివర్గాల ప్రజలు నష్టపోయేవిధంగా చేశాడన్నారు. ఈసమయంలో విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు అనిల్‌గౌడ్, ధర్మతేజ్ గౌడ్, నాయకులు ప్రభాకర్‌చౌదరి, లక్ష్మీనారాయణరెడ్డి, గౌస్, కొట్టం మాలిక్, రాజేష్‌నాయక్, అనుంపల్లి శివ, వెంకటేష్, వీరాంజినేయులు, మస్తాన్, ఓబిలేసు, షఫీ, ఓబిరెడ్డి, రామాంజినేయులు, లాల్‌స్వామి, ధనుంజయ, దేవదాసు, కుమార్, రఘువీరా, సుంకిరెడ్డి, లక్ష్మీనారాయణ, ధనుంజయ, రఘు, ధనశేఖర్, నారాయణస్వామి, రామచంద్ర, వీరేష్, జనసేన నాయకులు ధనుంజయ, షేక్షావలి, భాస్కర్, ఖాజా, జమీర్, లాలు, సిద్ధు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఆడుదాం ఆంధ్ర

పుట్లూరు : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం బాలాపురం గ్రామ సచివాలయ పరిధిలోని క్రీడాకారులకు మండల కేంద్రంలోని మైదానంలో క్రికెట్, వాలీబాల్ పోటీలను ఎంపిడిఒ యోగానందరెడ్డి, ఇఒఆర్‌డి ఆనంద్‌ప్రసాద్, పంచాయతీ సెక్రటరీ వెంకటనాయుడు ప్రారంభించారు. సచివాలయ పరిధిలో గెలుపొందిన వారికి మండల స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

In the court of the Prl. District Judge:Ananthapuramu
T.R.Crl.M.P.No:18/2023
Between:
Iguduru Ramudu & others ...**Petitioners**
And
Ulavala Naganna & others ...**Respondants**
Notice to Respondant No:1,2,3,&4
R.1:Ulavala Naganna S/o Late U.Nagappa
R.2:Ulavala Suresh S/o U.Naganna
R.3:Ulavala Raghavendra S/o U.Naganna
R.4:Ulavala Sulochana W/o U.Naganna
All are R/at Duggupalli Village, Yellanur Mandal.
పై నెంబరు కేసులో రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తం 03/01/2024 వ తేది ఉదయం 10:30 గంIIలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(By order of the court)
D.SHAFIULLA,
Advocate, Anantapuramu, Cell:9700019711

In the court of the IInd Addl.Junior Civil Judge:Ananthapuramu
I.A.No:11/2023 in O.S.No:41/2023
Between:
Kalluru Vasantha Kumar ...**Petitioner/Plaintiff**
And
Gogula Surya Prasad ...**Respondant/Defendant**
Notice to Respondant/Defendant
To:
Gogula Surya Prasad S/o G.Balanna, R/at D.No:5-967, 5th Road, Ananthapuramu .
పై నెంబరు కేసులో Respondant/Defendant అయిన మీ హాజరు నిమిత్తం 05/01/2024 వ తేది ఉదయం 10:30 గంIIలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(By order of the court)
A.PRABHAKAR REDDY,
Advocate, Anantapuramu, Cell:9441380404

In the court of the Prl.Junior Civil Judge:Ananthapuramu
O.S.No:103/2021
Between:
Smt.P.Savithri ...**Plaintiff**
And
S.Seshasayana Reddy ...**Defendant**
Notice to Defendant
To:
S.Seshasayana Reddy S/o S.Subba Reddy, R/at D.No:6-2-446, Now R/at D.No:6-2-721, Kovvuru Nagar, Ananthapuramu .
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 11/01/2024 వ తేది ఉదయం 10:30 గంIIలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(By order of the court)
K.SREENIVAS REDDY,
Advocate, Anantapuramu, Cell:9848226646

In the court of the Hon'ble IV th Addl.District Judge:Ananthapuramu
I.A.No:374/2023 in C.M.A.No:08/2023
Between:
Gollapalli Vasudeva Reddy
...**Petitioner/Appellant/Plaintiff**
And
1.Bella Adinarayana,
2.P.Narayana Swamy
...**Respondants/Defendants**
Notice to Respondant No:1 and 2
R1: Bella Adinarayana S/o B.Nadipi Narayana , R/at D.No:4-1305, Papampeta, Ananthapuramu Rural.
R2:P.Narayana Swamy S/o Late P.Pullaiah, R/at MIG-68,AP HB Colony,Ananthapuramu Town.
పై నెంబరు కేసులో రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తం 23/01/2024 వ తేది ఉదయం 10:30 గంIIలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(By order of the court)
P.KRISHNA SWAMY KUMAR,
CIDDI GANGADHAR REDDY,
Advocates, Anantapuramu.
CELL:9440152733

మద్యం అమ్మకాలపై నియంత్రణ పెట్టాలి : జెవివి

అనంతపురం కలెక్టరేట్ : డిసెంబర్ 31వతేదీ సందర్భంగా మద్యం అమ్మకాలపై నియంత్రణ పెట్టి ఆటపాటలతో నూతన సంవత్సరాన్ని ఆహ్వానించాలని ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి ఉత్తరం రాసినట్లు జెవివి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ గేయానంద్, కుర్రా రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం తాగి జరుగుతున్న ప్రమాదాలు, ప్రాణనష్టాలు తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిలిస్తున్నాయన్నారు. వాటిని నిరోధించడం అందరి బాధ్యత అన్నారు. ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకల సాకుతో వేల కోట్ల రూపాయల మద్యం వ్యాపారం సాగుతోందన్నారు. కావున మద్యం అమ్మకాలను కట్టడి చేయాల్సిన అవసరం ఉందన్నారు

ప్రజాశక్తి క్యాలెండర్ల ఆవిష్కరణ

నార్పల : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హరికుమార్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపిడిఒ దివాకర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి గురువారం ప్రజాశక్తి దినపత్రిక కాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక, కర్షక వర్గాలకు అండగా, ప్రజల పక్షాన నిలుస్తూ వాస్తవాలను నిర్భయంగా వెలికితీస్తున్న ప్రజాశక్తి దినపత్రిక భవిష్యత్తులో మరింత ఉన్నతి సాధించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమాల్లో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీనరసింహులు, సిఎస్‌డిటి రాజశేఖర్, రెవెన్యూ ఇన్స్‌పెకర్ జ్యోతిరాణి, మేజర్ పంచాయతీ కార్యదర్శి అశ్వర్థనాయుడు, సీనియర్ అసిస్టెంట్ నూరుమహమ్మద్, హెడ్ కానిస్టేబుళ్లు భాస్కర్, చలపతి, కానిస్టేబుళ్లు అమర్, అనిల్, రాము, దివాకర్, హరి, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

డి.హీరేహాల్ : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ప్రజాశక్తి నూతన క్యాలెండర్‌ను ఎస్ఐ రంగడుయాదవ్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కార్మిక పత్రికగా ప్రజాశక్తి ప్రజల మన్ననలు పొందుతోందన్నారు.

బొమ్మనహాల్ : మండలంలోని తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ షకీలా గురువారం ప్రజాశక్తి క్యాలెండర్లను వేర్వేరుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ డిటి సుజాత, ఆర్ఐ బాలకృష్ణ, వీఆర్వోలు, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఐగా ఎంపికైన లావణ్యకు ఎంపిపి అభినందనలు

నార్పల : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్ఐ ఫలితాల్లో నియమితులైన మండలంలోని నాయనపల్లి గ్రామానికి చెందిన లావణ్యను ఎంపిపి నాగేశ్వరరావు గురువారం అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మునిరెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చెవిలో పూలు పెట్టుకుని పారిశుధ్య కార్మికుల నిరసన

గుత్తిలో చెవిలో పూలు పెట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-గుంతకల్లు

సిఎం జగన్‌రెడ్డి ప్రతిపక్ష హోదాలో చేపట్టిన పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కాంట్రాక్టు కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం 3వరోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా నాయకులు కె.సరసయ్య, నాయకులు సూరి ఆధ్వర్యంలో కార్మికులు చెవిలో పూలు పెట్టుకుని మున్సిపల్ కార్యాలయం నుంచి పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.

గుత్తి : ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ గురువారం మున్సిపల్ కార్మికులు చెవిలో పూలు పెట్టుకుని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఏపీ అంగన్వాడీ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె మూడో రోజుకు చేరుకుంది. టిడిపి నాయకుడు పెరుమాళ్ల జీవానందరెడ్డి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు కరిడికొండ సూరి, జనసేన నాయకులు, తదితరులు సమ్మెకు మద్దతు పలికారు. శిబిరంలో బైఠాయించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ గుత్తి పారిశుధ్య కార్మికుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.రామాంజినేయులు, కె. సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు కె.మహేష్, కోశాధికారి బాల రంగన్న, నాయకులు ఈశ్వరయ్య, సుంకన్న, ఇంజనీరింగ్ విభాగ కార్మికుల సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రాజా, కార్యదర్శి రవిశంకర్, నాయకులు మురళి, నరసింహ, శేఖర్, ఆది, తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి : మున్సిపల్ కార్మికులకు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని చేపట్టి నిరవధిక సమ్మె గురువారం 3వరోజుకు కొనసాగింది. ఇందులో భాగంగా మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. ఇప్పటికైనా సిఎం జగన్ స్పందించి మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఎస్పీ ఆల్‌రౌండ్ ప్రదర్శన

'పోలీస్' క్రికెట్‌లో సిబ్బందిని ఉత్తేజపరిచిన అన్బురాజన్

బ్యాటింగ్ ఆడి వస్తున్న ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

జిల్లా పోలీస్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్‌లో భాగంగా గురువారం స్థానిక పోలీస్‌పరేడ్ మైదానంలో జరిగిన క్రికెట్ పోటీలో ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ ఆల్‌రౌండర్ ప్రదర్శన చేసి సిబ్బందిని ఉత్తేజపరిచారు. జిల్లా ఏఆర్ జట్టు, తాడిపత్రి సబ్ డివిజన్ జట్ల మధ్య గురువారం ఫైనల్ క్రికెట్ మ్యాచ్ జరిగింది. తొలత బ్యాటింగ్‌కు దిగిన ఏఆర్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 177 పరుగులు చేసింది. ఏఆర్ జట్టు తరుపున ఆడిన ఎస్పీ బ్యాటింగ్‌లో 24 పరుగులు సాధించి బౌలింగ్‌లో 3 వికెట్లు సాధించాడు. కీలక 19 ఓవర్‌లో బౌలింగులో ఉత్తమ ప్రతిభ కనబరిచి రెండు పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీశాడు. ఎస్పీకి తోడుగా బ్యాటింగ్ చేసిన అదనపు ఎస్పీ ఆర్.విజయభాస్కర్‌రెడ్డి బ్యాటింగ్, ఫీల్డింగ్, బౌలింగ్‌లో ఆకట్టుకున్నాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన తాడిపత్రి సబ్ డివిజన్ జట్టు 157 పరుగులకే ఆలౌట్ అయింది.

వంద మీటర్ల పరుగులో ఎస్పీ ఫస్ట్

స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో జరిగిన 100 మీటర్ల పరుగులో ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ ప్రథమ స్థానంలో నిలిచారు. బేస్ట్ త్రీ మెంబర్స్‌ను సెలెక్ట్ చేసి వారితోపాటు ఎస్పీ, ట్రైనీ డీఎస్పీ హేమంత్‌కుమార్ పరుగెత్తారు. ఈ పరుగులో ఎస్పీ ప్రథమ స్థానంలో నిలిచారు. ఈకార్యక్రమాల్లో అదనపు ఎస్పీ ఆర్.విజయభాస్కర్ రెడ్డి, తాడిపత్రి డీఎస్పీ సి.ఎం గంగయ్య, ట్రైనీ డీఎస్పీ హేమంత్‌కుమార్, సిఐలు శంకర్‌రెడ్డి, దేవానంద్, ఆర్ఐలు హరికృష్ణ, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్‌రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్‌పాల్, శ్రీనివాసులనాయుడు, శివప్రసాద్, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ ముందు ధర్నా

డిఆర్‌ఒ గాయత్రీదేవికి వినతిపత్రం సమర్పిస్తున్న విఆర్‌ఎలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సిఎం జగన్ ఎన్నికల ముందు విఆర్‌ఎలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు వై.వెంకట్ నారాయణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్, సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. గ్రామ రెవెన్యూ సహాయకుల రాష్ట్ర సంఘం పిలుపు మేరకు గురువారం కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో దిగువ స్థాయిలో పని చేస్తూ నిత్యం ప్రజలతో సంబంధాలు కలిగి ఉన్న విఆర్‌ఎల పట్ల ప్రభుత్వం చిన్నచూపు తగదన్నారు. పేరుకు మాత్రం పార్ట్‌టైం ఉద్యోగులు అని చెబుతూ రాత్రి, పగలు తేడా లేకుండా పని చేయిస్తున్నారన్నారు. ముఖ్యంగా భూ రీసర్వేలో వీఆర్‌ఏలు కీలకంగా పని చేస్తున్నారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిఎం జగన్ తమ నిరసన దీక్ష శిబిరం వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. హామీ ఇచ్చి ఐదేళ్ల గడిచినా ఇప్పటికైనా ప్రభుత్వం దిగి రాకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఎలు నారాయణస్వామి, తిప్పేస్వామి, వీరన్న, నాగరాజు, వన్నూరుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌బిఎన్ అధ్యాపకులకు నంది పురస్కారాలు

పురస్కారాలు అందుకుంటున్న అధ్యాపకులు

అనంతపురం : నగరంలోని ఎస్-ఎస్‌బిఎన్‌లో పని చేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులకు బంగారు నంది పురస్కారాలు లభించాయి. కళాశాలలో తెలుగు అధ్యాపలుగా పని చేస్తున్న డాక్టర్ ఎన్.ఓబిరెడ్డి, వాదులపల్లి ఫిరోజా తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని చిక్కడపల్లిలో ఉన్న త్యాగరాయ గానసభ హాల్లో ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పురస్కారాలు అందుకున్నారు. పురస్కారాలను అందుకున్న అధ్యాపకులను తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రశంసించారు.

జాతీయ సదస్సుకు 'నాగమల్లి ఓబులేసు'

ఉరవకొండ : శ్రీసత్యసాయి జిల్లాలో భారతీయ ఇంజనీరింగ్ సైన్స్, టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్శిటీలో 2023 డిసెంబర్ 29 నుంచి 30వ తేదీ వరకూ వ్యవసాయంలో మిల్లెట్స్ పరివర్తన సంభావ్యతపై జరగనున్న సదస్సుకు జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసుకు ఆహ్వానం అందింది. సుస్థిర వ్యవసాయాన్ని సాధించడం, ప్రపంచ ఆహార భద్రతకు భరోసా ఇవ్వడంలో మిల్లెట్ల సామర్థ్యాన్ని సమగ్రంగా అన్వేషించడం ఈ సదస్సు ప్రాథమిక లక్ష్మమని ఓబులేసు తెలిపారు.

నమ్మకద్రోహి సిఎం జగన్‌రెడ్డి

టిడిపి రాష్ట్ర కార్యదర్శి అలం నరసానాయుడు

ప్రజాశక్తి-నార్పల

సిఎం జగన్‌రెడ్డి నమ్మకద్రోహి అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అలం నరసానాయుడు విమర్శించారు. గురువారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాడుకుని వదిలేయడం జగన్‌రెడ్డి నైజం అన్నారు. తన సొంత ప్రయోజనం కోసం ఎవరినైనా బలిపెట్టడం సిఎం లక్షణమన్నారు. చెప్పేదొకటి, చేసేదొకటి అన్నారు. విశ్వసనీయత లేని జగన్‌రెడ్డి 57 నెలల పాలనలో ఏ వర్గం సంతోషంగా లేదన్నారు. తనకు ఓట్లేసి గెలిపించిన సొంత జిల్లా ప్రజలకే తీరని ద్రోహం చేశారన్నారు. కడప స్టీల్ ప్లాంట్, అన్నమయ్య డ్యాం బాధితుల్ని నట్టేట ముంచాడన్నారు. కృష్ణా, తుంగభద్ర జలాలపై హక్కుల్ని ధారాదత్తం చేసి రాయలసీమ ప్రాజెక్టులకు ద్రోహం చేశాడన్నారు. ఆఖరికి తన తల్లి, చెల్లికి ద్రోహం చేసిన ఘనత సిఎంకే దక్కుతుందన్నారు. నమ్మిన ఎమ్మెల్యేలు, ఓట్లేసిన దళితులు, మైనార్టీలు, వాలంటీర్లు, సిపిఎస్ పేరుతో ఉద్యోగులను మోసం చేశాడన్నారు. ఇక మద్యనిషేధం ఏమైందని ప్రశ్నించారు. మరోవైపు విద్యుత్ ఛార్జీలు, వివిధ రకాల పన్నులు పెంచి పేదల నడ్డి విరిచాడన్నారు. టిడిపి హయాంలో అమలు చేసిన దాదాపు 120 సంక్షేమ పథకాలు రద్దు చేశాడని గుర్తు చేశారు. 14 లక్షల ఎకరాల అసైన్‌మెంట్ భూములను కబ్జా చేశారని ధ్వజమెత్తారు. వీటితోపాటు నిరుద్యోగుల గొంతు గోశాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని అమరావతిపై కేసులు వేయడంతోపాటు జగన్‌రెడ్డికి అత్యంత నమ్మకస్థుడి, అనుచరుడిగా ఉన్న మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, చివరకు ప్రశాంత్‌కిషోర్ దూరమయ్యారన్నారు.